జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

సోమవారం 09 సెప్టెంబర్ 2024



## విపత్తులు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆదుకోవాలి

రాకాసితండా ప్రజలు వరద కారణంగా సర్వస్వం కోల్పోయారు.

తండా ప్రజలు తమకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని కోరారని, అందరి ఆమోదం ప్రకారం

రాకాసితండాను సురక్షిత ప్రాంతానికి మార్చే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు



## ఇది ప్రజల ప్రభుత్వం.. వరద బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనుకాడం

- ఖమ్మం జిల్లాను ముంచెత్తుతున్న వర్షాలు
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలు కట్టలు తెగుతున్న చెరువులు
- భారీగా ముంపుకు గురైన పంట పొలాలు ఇండ్లు
- రెండు రోజులపాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన
- గండ్లు పడ్డ బ్రిడ్జిల గోడలపై నుంచి ధైర్యంగా నడుచుకుంటూ వెళ్లిన ఉపముఖ్యమంత్రి



# నష్టం ఆధారంగా పరిహారం ఇవ్వాలి

### ముంపుకు గురైన ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

### కస్నాతండాలో వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి**

వరదల కారణంగా రైతాంగంతో పాటు నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు తీవ్రంగా నష్టపోయారని నష్టం ఆధారంగా పరిహారం ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఎకరాకు రూ. 10వేల పరిహారం ఏమూలకు సరిపోదని కొన్ని ప్రాంతాలలో భూముల ఆనవాళ్లు కనిపించకుండా మేటలు వేశాయని మరికొన్ని ప్రాంతాలలో భూమి కోతకు గురైందని ఆయన తెలిపారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాలో వరద బాధిత కుటుంబాలకు సిపిఐ ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన దుప్పట్లను పంపిణీ చేశారు. కస్నాతండాలో బాధిత ప్రజలను కలిసి వివరాలు తెలుసుకుని - మిగతా3లో

## యస్ఆర్ -బిజీయన్ఆర్ ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం!

కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మే ళనంలో వక్తలు ఉద్ఘాటన

ఘనంగా గెంటేల నారాయణరావు వర్ధంతి

రెండు విలక్షణ పుస్తకాలు ఆవిష్కరణ.. హోరెత్తించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి:**

యస్ఆర్ బిజీయన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం నిర్వహించినట్లు సమ్మేళనంలో పాల్గొన్న వక్తలు ఉద్ఘాటించారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభమైన అపూర్వ సమ్మేళనంలో పెద్దసంఖ్యలో



కళాశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. తొలుత సయ్యద్ ఇబ్రహీం ఆద్వర్యంలో కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు 65వ వర్ధంతిని ఆయన విగ్రహానికి పూర్వ విద్యార్థులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమావేశంకు ముందు మరణించిన కళాశాల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులకు - మిగతా3లో

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి...ఎంఎల్ఏ మట్టా.

సత్తుపల్లి సెప్టెంబర్8 ప్రజా జ్యోతి.: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి, వెంసూరు, పెనుబల్లి, తల్లాడ కల్లూరు మండలాల ప్రజలు భారీ వర్షాలు కారణంగా ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి రావద్దని, అత్యవసరమైన తప్ప బయటకి రావాలని, వర్షాభావం ఏ విధంగా ఉంటుందో అర్థం కాని స్థితిలో ఉన్నది కాబట్టి, ప్రజలు వాగులు, కాలవలు దాటే ప్రయత్నం చేయవద్దని, వర్షాల కారణంగా కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని, నియోజకవర్గంలోని అధికారులు అందుబాటులో ఉన్నారని ,ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, లేదా నాకు అందించిన సత్వరమే మీకు సేవలు అందించడానికి మేమంతా నియోజకవర్గ ప్రజల కోసం సిద్ధంగా ఉన్నామని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా అధికారులు కూడా ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంత



వాసులను ముందుగా గుర్తించి, వారికి పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఘనంగా వినాయక చవితి వేడుకలు.

సత్తుపల్లి సెప్టెంబర్8 ప్రజా జ్యోతి.: వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు ఘనంగా ఆదివారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే స్నానమాచరించి, నూతన సాంప్రదాయ వస్త్రాలు ధరించి, ఇంటిని మామిడి తోరణాలతో అలంకరించి, 21 రకాల పత్రిని, పువ్వులను సేకరించి, మండపాల్లో మట్టితో తయారుచేసిన విగ్నేశ్వరుని ప్రతిమని ఉంచి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాకర్లపల్లి రోడ్ వెంకటేశ్వర రెసిడెన్సి లో సామూహిక గణేష్ ఉత్సవాల నిర్వహించారు, మండపాన్ని అలంకరించి ఔషధ గుణాలు కలిగిన 21 రకాల మొక్కల నుంచి ఆకులను,కాయలను, పువ్వులను సేకరించి పండుగను జరుపుకున్నారు. పూజకు ఉపయోగించే నేరేడు, మారేడు, మామిడి,ఉత్తరేణి, దేవదారు, మాచి పత్రం, ఉమ్మెత్త, రేగు, జాజి, బదరి,జమ్మి, తులసి మొదలగు ఔషధ గుణాలు కలిగిన ఆకులు, పళ్ళు, పువ్వుల గురించి వాటి వలన మన నిత్యజీవితంలో కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. వినాయకోత్పత్తి,చంద్ర దర్శన దోష, నివారణ కథను చదివి,



మడి, ఆచారంతో తయారుచేసిన పానకము, వడపప్పు, ఉండ్రాళ్ళు, పూర్ణాలు తదితర వంటలను నైవేద్యంగా సమర్పించి, అక్షింతలు శిరసున వేసుకొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదము స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బండారు ఉమామహేశ్వరరావు సంధ్యారాణి,పూరేటి శ్రీనివా సరావు, రాజ్యలక్ష్మి, అడప వాసుదేవరావు,శైలజ దంపతులు, బండారు సాయి శ్రీరామ్, చైతన్య,జ్ఞాపిక, త్రిభువన్, జతిన్, సుదీక్ష, సంజిత్ రెడ్డి,శ్రావణి,రాజేష్,తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి



బోనకల్,సెప్టెంబర్ 08,ప్రజా జ్యోతి: సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతిని మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావుగారు పాల్గొని మాట్లాడుతూ 2000 సం"లో విద్యుత్తు చార్జీలు విపరీతంగా పెంచిన రాష్ట్ర ప్రభుత్వంపై సిపిఎం ఆధ్వర్యంలో చలో హైదరాబాదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆ ఉద్యమంలో ఉద్యమకారులపై రాష్ట్ర ప్రభుత్వం గుర్రాలతో తొక్కించి, పోలీసులతో విచక్షణారహితంగా కొట్టించారని ఉద్యమంలో సత్తెనపల్లి రామకృష్ణ మరణించారని అనేకమంది గాయాలతో శాశ్వత వికలాంగులుగా మారారని,ఆ ఉద్యమం చరిత్రలో మర్చిపోలేనిదని ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం సత్తనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వంరావు,గిరిజన సంఘం జిల్లా నాయకులు గుగులోతు పంతు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య జాలు, మండల కమిటీసభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, ఏసుపోగు బాబు,మోటమర్రి శాఖ కార్యదర్శి పిక్కల సీతారాములు,ఉప్పర శ్రీను నివాళులర్పించారు.

# సుధారాణికి విమెన్ ఎక్స్ లెన్స్ పురస్కారం.



సత్తుపల్లి సెప్టెంబర్8 ప్రజా జ్యోతి : సామాజిక సేవ చేస్తున్నందుకు గానూ, సత్తుపల్లి పట్టణానికి చెందిన కి చెందిన సనాతన ఆయుర్వేద వైద్యురాలు, సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి కి విమెన్ ఎక్స్ లెన్స్ పురస్కారం కు ఎంపిక అయింది. ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జీసీఎస్ వల్లూరి ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. సనాతన ఆయుర్వేద వైద్యురాలిగా, సమాజ సేవకురాలిగా సుధారాణి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని. ఆమె సేవా గుణాన్ని మెచ్చి జీసీఎస్ వల్లూరి ట్రస్ట్ ఫౌండేషన్ వారు సుధారాణిని విమెన్ ఎక్స్ లెన్స్ పురస్కారం తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీసీఎస్ వల్లూరి ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రాజు,సినీ యాక్టర్ శ్రీ తిరుపతి దొరై , మల్కాజ్ గిరి కోర్టు జడ్జి బూర్గుల మధు సుధన్, గుత్తి కొండ కిరణ్, రిటైర్డ్ ప్రిన్సి పాల్ గుత్తి కొండ కిరణ్ పాల్గొన్నారు.

# ప్రత్యాన్మాయ మార్గం పూర్తయ్యే వరకు వంతెనలపై ప్రయాణించవద్దు

ఖమ్మం, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి: ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ మార్గాలలో వాహనాల రాకపోకలు కొనసాగించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు/వరద ప్రవాహంతో ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన స్పాన్ బేరింగ్ పై నుంచి పక్కకు జరిగిన దృష్ట్యా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్లు, భవనాల శాఖ అధికారులు మరమ్మత్తుల కోసం వంతెన ఇరువైపులా గోడ నిర్మాణం చేపట్టారని తెలిపారు. అదేవిధంగా తదుపరి సూచనల వరకు భారీ వాహనాలు (బస్సులు, లారీలు, గూడ్స్ క్యారియర్లు మొదలైనవి) కూడా పాత మున్నేరు కాల్వఒడ్డు వంతెన మీదుగా రాకపోకలు నిలిపివేయడం జరిగిందని, కావున ఖమ్మం టౌన్ నుండి వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు ప్రయాణికులు కింది ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు అనుసరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్ని భారీ వాహనాలు శ్రీ శ్రీ సర్కిల్ – బైపాస్ రోడ్డు మీదుగా కరుణగిరి వంతెన – వరంగల్ క్రాస్ రోడ్డు మీదుగా రాకపోకలకు అనుమతిస్తారు. పాత బస్టాండ్ నుండి కోదాడ లేదా వరంగల్ వైపు వెళ్లే టిజి ఆర్టీసీ బస్సులు పాత బస్టాండ్– మయూరి బ్రిడ్జ్ – జూబ్లీ – నెహ్రూ సర్కిల్– ఎఫ్సిఐ గోడౌన్ – కరుణగిరి – వరంగల్ క్రాస్ రోడ్ నుండి, అటువైపుగా నడపబడతాయి. కొత్త బస్టాండ్ నుండి కోదాడ లేదా వరంగల్ వైపు వెళ్లే టీజీ ఆర్టిసి బస్సులు కొత్త బస్టాండ్– కరుణగిరి బ్రిడ్జ్– వరంగల్ క్రాస్ రోడ్ నుండి రాకపోకలు కొనసాగుతాయి. ద్విచక్ర వాహనం, కార్లు, ఆటోలు మొదలైన అన్ని తేలికపాటి మోటారు వాహనాలు పాత మున్నేరు వంతెన (కాల్వ ఒడ్డు) గుండా వెళ్లేందుకు అనుమతిస్తారు. పై సూచనలు గ్రహించి, ప్రజలు సహకరించాలని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మండల స్థాయిలో జరిగే ప్రజావాణి రద్దు

ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: భారీ వర్షాల నేపథ్యంలో నేడు జిల్లా, మండల స్థాయిల్లో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి, కలెక్టరేట్ కు గాని, మండల తహసీల్దార్ కార్యాల యాలకు గాను రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వరద బాధితులకు అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్



ఖమ్మం, సెప్టెంబర్ 08, ప్రజా జ్యోతి. ఇ టీవల ఖమ్మం లో వచ్చిన వరదల కాం ణంగా అనేక ప్రాంతలు జలమయమై అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట 49 వ డివిజన్ నివాసి వల్లపుదాసు గోవర్ధన్ మరియు వారి కూతురు యార్లగడ్డ స్నేహ గార్ల సహకారం తో వారి ఆధ్వర్యంలో ఓవర్ బ్రిడ్జి క్రింద గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వరద బాధిత పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం ను 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు పాల్గొని అన్నదానం ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వరద బాధితులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం లో వల్లపుదాసు గోవర్ధన్, మరియు వారి కూతురు యార్లగడ్డ స్నేహ, చంద్రకాని రేవంత్, గిరిధర్, జక్కుల వెంకటరమణ, కందుకూరి మహేష్, మొఘపోతుల హరీష్, చాపల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ సమర్థవంతంగా నిర్వహించాలి



ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. ఆదివారం జిల్లా అటవీ అధికారి ముంపు ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ చేపట్టే సిబ్బందికి లైఫ్ జాకెట్లు, స్పీకర్లు జిల్లా అటవీ అధికారి ఛాంబర్ లో పంపిణీ చేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ, బాధలో ఉన్న ముంపు బాధితులకు మేమున్నాం అంటూ రక్షణ కల్పించి, వారిలో మనోస్థైర్యం నింపాలని అటవీ అధికారి ఈ సందర్భంగా తెలిపారు.

## ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: ఇండ్ల నుండి బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ కోరారు.ముంపు ప్రాంత ప్రజలను అధికారులు పునరావాస కేంద్రానికి వెళ్లాలంటే సిద్ధంగా ఉండాలని అధికారులకు సహకరించాలన్నారు. అత్యవసరానికి టోల్ ఫ్రీ నెం. 1077 కి కాల్ చేయాలన్నారు. ఖమ్మంలో శనివారం నుండి మరొకసారి భారీ వర్షం కురవడంతో శనివారం రాత్రి నుండి తెల్లవారి వరకు ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ అనేకమంది ఇళ్లకు వెళ్లి వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వారికి కావలసిన ఆహార పదార్థాలు దుప్పట్లు మందులు తదితరులు ఎలా అందుతున్నాయో అడుగడుగున పరిశీలిస్తు పూర్తిగా సేవా కార్యక్రమంలో నిమగ్నం అయిపోయారు.

## క్షేత్రస్థాయిలో బాధితులు వివరాలు సేకరించాలి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్





ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో నష్టం వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఆదివారం కాల్వోడ్డు, జూబ్లీక్లబ్, రజబ్అలీ పార్క్ ఏరియా, జూబ్లీపురా, మున్నేరు వరద ముంపు ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించి, బాధితులతో మాట్లాడారు. ఇటీవల వచ్చిన వరద ఎన్నడూలేని విధంగా జూబ్లీ క్లబ్ వరకు రావడానికి గల ప్రధాన సమస్యలను పరిష్కరించడం కోసం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులు, చిరు వ్యాపారులతో మాట్లాడి వరద ముంపు ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో లేని విధంగా వర్షం బీభత్సం సృష్టించిందని, పలు కుటుంబాలకు ఆస్తి నష్టం అపారంగా జరిగిందని బాధితులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని జరిగిన నష్టం వివరాల సేకరణ ప్రక్రియ చురుగ్గా కొనసాగుతుందని చెప్పారు. మున్నేరు వరద బాధితుల సమగ్ర సమాచారం వేగవంతంగా ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఇబ్బందులు, రోడ్లు, సైడ్ కాలువలు, విద్యుత్ లైన్ లు, వివిధ మౌలిక సదుపాయాలను ప్రాథమిక అంచనాలతో తక్షణ మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. పర్యావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ప్రకృతి విపత్తులు అసాధారణ స్థాయిలో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని అన్నారు. వాతావరణ శాఖ చెప్పిన సూచనల ప్రకారం మున్నేరు ఎగువన ఉన్న వర్షభావం వల్ల ముందస్తు ముప్పులను గమనించి మున్నేరు పరివాహక లోతట్టు ప్రాంతాలలో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు రావాలని కోరుతూ ఇంటింటి తిరిగి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. దయచేసి అధికారులకు, సిబ్బందికి మున్నేరు ముంపు ప్రదేశాల స్థానికులు సహకరించాలని కలెక్టర్ అన్నారు. రానున్న నాలుగైదు రోజులు వర్షాల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, జర్వం, సీజనల్ వ్యాధులను నిర్లక్ష్యం చేయవద్దని కలెక్టర్ సూచించారు.

## విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ముందుకు వెళ్తాం







ఎం.సాయిబాబా నున్న నాగేశ్వరరావు పిలుపు

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి:విద్యుత్ పోరాట అమరవీరుల కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ 24వ వర్ధంతి సందర్భంగా సిపిఎం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో తలసేమియా పిల్లలకు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. సత్తెనపల్లి రామకృష్ణ 24వ వర్ధంతి సందర్భంగా జండా ఆవిష్కరణను సి.పి.ఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నున్న నాగేశ్వరరావు ఎగరవేసినారు. అనంతరము సిపిఎం జిల్లా నాయకురాలు బుగ్గవీటి సరళ, నున్న నాగేశ్వరరావు ఎం సాయిబాబా సత్తెనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కామ్రేడ్ దొంగల తిరుపతిరావు అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జాతీయ నాయకులు ఎం. సాయిబాబా సి.పి.ఎం జిల్లా కార్యదర్శి లినున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ 2000 సంవత్సరం విద్యుత్ పోరాటంలో అమరుడైన కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ స్ఫూర్తితో సి.పి.ఎం పార్టీ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని సందర్భంలో భాగంగా కరోనాసమయంలో రక్తదానంతో పాటు కరోనా బాధితులకు జిల్లా ఆఫీసులో ఐసోలేషన్ కింద గా మార్చి బాధితులకు మంచాలు పండ్లు బట్టలు ఇవ్వటం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు ప్రస్తుతం వరద బాధితులకు నిత్యవసర వస్తువులు ఆహారము బట్టలు తోపాటు నిరాశ్రయిన బాధితులకు హవేలీ పార్టీ ఆఫీసులోనే ఆశ్రయం కల్పించడం జరిగిందని దానిలో భాగంగా రామకృష్ణ వర్ధంతి సందర్భంగా తలసేమియా పిల్లలకు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని అదేవిధంగా ఈ విద్యుత్ పోరాట స్ఫూర్తితో గత 24 సంవత్సరాల నుండి విద్యుత్ రేట్లు పెంచడానికి ఏ ప్రభుత్వం ప్రత్యక్షంగా పెంచడం సాహసించటం లేదని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ సందర్భంగా నేతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ సతీమణి మంగ కూతురు రమ్య సి.పి.ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ జిల్లా కమిటీ సభ్యులు వై విక్రమ్ నవీన్ రెడ్డి ఎం ఏ జబ్బార్, బండారు రమేష్, స్క మీరా బషీరుద్దీన్, రమ్య కొనిజర్ల మండల కార్యదర్శి కుటుంబరావు మండల కమిటీ సభ్యులు సత్తెనపల్లి శ్రీను, కే అమరావతి, కే నవీన్, గుర్రం వెంకటస్వామి, తోట నాగరాజు, తిపర్తి నరసింహారావు, దంతనల నరసింహారావు, జల్లి ఆనందరావు, మరియు సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, మురారి, మాచర్ల గోపాల్, వద్దేపల్లి నరేందర్, గాలి అంజయ్య, బోడెపూడి వీరభద్రం, నల్లమల్ల సత్యనారాయణ కర్ల వీరస్వామి దొంతన పోయిన వినోదు నాగేశ్వరరావు కెవి నవీన్ తోట వెంకన్న తాడేపల్లి క్రాంతి కుమార్ గుడ్ల వెంకటేశ్వర్లు బట్టు శ్రీను, వర్మ ,నల్లమల్ల సత్యనారాయణ, కుర్ర వెంకటస్వామి, గాలి అంజయ్య కాటేపల్లి క్రాంతి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



కల్లూరు సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని కిష్టయ్య బంజరు గ్రామ పంచాయతీ లో గల వీరబ్రహ్మేంద్ర కాలనీ గ్రామ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదిన సందర్భంగా ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే స్నానమాచరించి, నూతన సాంప్రదాయ వస్త్రాలు ధరించి, ఇంటిని మామిడి తోరణాలతో అలంకరించి,21 రకాల పత్రిని, పువ్వులను సేకరించి,మండపాల్లో మట్టితో తయారుచేసిన విగ్నేశ్వరుని ప్రతిమని ఉంచి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక గణేష్ ఉత్సవాల నిర్వహించారు,మండపాన్ని అలంకరించి ఔషధ గుణాలు కలిగిన 21 రకాల మొక్కల నుంచి ఆకులను,కాయలను,పువ్వులను సేకరించి పండుగను జరుపుకున్నారు.పూజకు ఉపయోగించే నేరేడు,మారేడు, మామిడి,ఉత్తరేణి,దేవదారు,మాచి పత్రం,ఉమ్మెత్త,రేగు,జాజి, బదరి,జమ్మి, తులసి మొదలగు ఔషధ గుణాలు కలిగిన ఆకులు, పళ్ళు,పువ్వుల గురించి వాటి వలన మన నిత్యజీవితంలో కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. వినాయకోత్పత్తి,చంద్ర దర్శన దోష, నివారణ కథను చదివి,మడి, ఆచారంతో తయారుచేసిన పానకము,వడపప్పు,ఉండ్రాళ్ళు, పూర్ణాలు తదితర వంటలను నైవేద్యంగా సమర్పించి,అక్షింతలు శిరసున వేసుకొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదము స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కంభంపాటి పుల్లాచారి,రామడుగు పురుషోత్తమాచారి,సత్తెనపల్లి శ్రీరామా చారి, వెల్లంకి సూర్యం, చింతోజు నాగభూషణ చారి, వెనిగళ్ళ నాగేశ్వరరావు, ముచ్చర్ల వేణుమాధవా చారి,శివాజీ, పాపగంటి అర్జున చారి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు ఆర్థిక సాయం



ఖమ్మం , సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల వల్ల సర్వం కోల్పోయిన వడ్డెర సంఘం కులస్తులను ఆదుకునేందుకు వడ్డెర సంఘం ముందుకొచ్చింది. ఆదివారం వడ్డెర సంఘం అధ్యక్షులు ఇటీవల నూతనంగా ఎన్నికైన గుంజా శ్రీను, సెక్రటరీ కూరాకుల మల్లికార్జున్ ప్రకాష్ నగర్ మున్నేరు వరద బాధితులైన వడ్డెర సంఘ సభ్యులకు నష్టాన్ని అంచనా వేసి పంపింగ్ వెల్ రోడ్ పెద్దమ్మ గుడి దగ్గర ఒక్కొక్క కుటుంబానికి 12 వేల రూపాయలు, 6 వేల రూపాయల చొప్పున 30 కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు గుంజా శీను మాట్లాడుతూ ప్రభుత్వం వరద బాధితులకు రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీను, ఓర్స్ కృష్ణ, వేముల వీరయ్య, వల్లెపు శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆహార దినుసుల కిట్లు , దుప్పట్లు పంపిణీ



ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి : మున్నేరు వరద ప్రభావిత ప్రాంతమైన దానవాయిగూడెం బాధితులకు ఆదివారం ఖమ్మం నగరంలోని విజయలక్ష్మి నర్సింగ్ హోమ్ లో ఖమ్మం జిల్లా అభ్యుదయ పద్మశాలి సంఘం , రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆహార దినుసుల కిట్లు , దుప్పట్లను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గౌరవా ధ్యక్షుడు వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మున్నేరు పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చి అనేక ఇల్లు మునిగి పోయాయని అన్నారు. ముఖ్యంగా దానవాయి గూడెం ప్రాంతంలో పద్మశాలి కుల బాంధవులకు జిల్లా రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో వారి వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆహార దినుసుల కిట్లను , రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్ల కాటి రాజ్ కుమార్ , మాట్లాడుతూ పద్మశాలి కుటుంబ లకు కుటుంబాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని , అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు అప్పల శ్రీనివాస్ , మారోజు రమేష్ , వేముల బాలరాజు , గుంటి నగేష్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండా పద్మ , జంజిరాల విజయశాంత , ఉదారి మాధవి , జల్లా వెంకటేశ్వరరావు , గజేంద్రుల నాగేశ్వరావు , బిక్షం , ముల్కా సురేష్ , రచ్చ రామారావు , ఉదారీతేజ , కిరణ్ , శంకర్ , మారుతి రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## కొలువుదీరిన గణనాథుడు.



ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు.

కారేపల్లి,సెప్టెంబర్8,ప్రజాజ్యోతి: శనివారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలతో పాటు గేట్ కారేపల్లిలో ఏర్పాటు చేసిన మండపంలో బొజ్జగణపయ్య కొలువుదీరారు. ప్రత్యేక నైవేద్యాలు సమర్పించిన భక్తులు కోర్కెలు తీర్చాలని గణపతిని వేడుకున్నారు.పలువురు మట్టి గణపతి ప్రతిమలకు పూజలు చేశారు. కులమత భేదం లేకుండా, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకున్ని ఏర్పాటు చేశారు. గేటు కారేపల్లెలో పూజారి వలివేటి సురేందర్ శర్మ ఆధ్వర్యంలో చెరుకూరి నరసయ్య, కంటగాని లింగయ్య, నూకల వెంకటేశ్వర్లు దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజల అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీపీ సేవలు ఆదర్శనీయం... కూసంపూడి



సత్తుపల్లి సెప్టెంబర్8 ప్రజా జ్యోతి.: ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు సేవలు ఆదర్శనీయమని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్,మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు లు అన్నారు. ఎంపీపీ పదవీ విరమణ సందర్భంగా, బేతుపల్లి గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో బెటాలియన్ లో ఏర్పాటు చేసిన సన్మాన సభకు వారు ఆదివారం హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీపీ దంపతులను పూలమాలలు, గజ మాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో వారు చేసిన సేవలు అమోఘమని, ఆదర్శనీయమని, ఎక్కడా వివాదం లేకుండా, తారతమ్యం లేకుండా, మండలంలోని పంచాయతీకి నిధులు ఇవ్వటంలోనూ, సర్పంచులకు, ఎంపీటీసీలకు తగు సూచనలు సలహాలతోటి, మండలాన్ని అభివృద్ధి పథంలో, ముందుకు నడిపిన ఘనత వారికే దక్కిందన్నారు. ఇలాంటి ప్రజాప్రతినిధులు దొరకటం అదృష్టం అని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో గంగారం సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, యాగంటి శ్రీనివాస్ రావు, రఫీ, వీరపనేని బాబి, వల్లభనేని పవన్, అంకమ రాజు, అద్దంకి అనిల్, పర్వత నేని వేణు, చీఫ్ జగదీష్, కలసాని గజేంద్రరావు, మాదిరాజు వాసుదేవరావు, తోట నాగరాజు, సోషల్ మీడియా వినుకొండ వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి గౌసుద్దీన్ ఆపన్న హస్తం.



కారేపల్లి, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: బాధిత కుటుంబానికి గౌసుద్దీన్ ఆపన్న హస్తం అందించారు . వారం రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని భరత్ నగర్ కాలనీకి చెందిన చలివేంద్రం లక్ష్మినారాయణ ఇల్లు కూలిపోయింది. దాంతో ఆ కుటుంబం నిరాశ్రయులయ్యారు .ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసు ద్దీన్ బాధితులకు అండగా నేనున్నానంటూ శుక్రవారం వారి వద్దకు వెళ్లి , రూ 3000 రూపాయలను ఆర్థిక సాయం అందించారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మానవత్వం పరిమళించిన మంచి మనసుకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, చెవుల అనిల్ కుమార్, ఉదయ్ నరేష్, అబ్దుల్వాయిబ్, కాంతయ్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు నిత్యవసరాల పంపిణీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్




ఖమ్మం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంత ముంపు బాధితులకు శనివారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. బియ్యం, పప్పు, ఉప్పు వంటనూనె తదితర సామగ్రిని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ...రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం స్పష్టం చేస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ సలహాలను, సూచనలను పాటించి పునరావాస కేంద్రాలకు తరలి వెళ్ళాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం కూడా ఉండటంతో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఖమ్మం జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఎప్పుడూ అండగా ఉంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ గుండెపోగు నరేష్, వైస్ ప్రెసిడెంట్ యం. వినయ్ కుమార్, ట్రెసరర్ వంకాయల నవీన్,వినయ్,సల్మాన్, నాని, పాషా నోవాకేర్ బ్లడ్ బ్యాంక్ వినయ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు

## దేవాదాయ సిబ్బంది ఆధ్వర్యంలో అన్నదానం.



కారేపల్లి, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని విజయ విఘ్నేశ్వర పూజార్ల సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాష్ శర్మ, దేవాదాయ సిబ్బంది తోటకూరి వెంకటేశ్వర్లు,పృధ్వి, ప్రవీణ్ ల ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలోని వరద బాధితులకు అన్నదానం నిర్వహించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఖమ్మం పరిధిలో మున్నేరు వాగు పొంగి ప్రవహించడం వల్ల నిరాసురులైన వారికి దేవాదాయ సిబ్బంది ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరాశ్రయులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నటువంటి మాకు అన్నదానం చేసినటువంటి దేవాదాయ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధ లతో గణేష్ నవ రాత్రులు జరుపుకుందాం




ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి:పోలీసులు సూచించిన నిబంధనలను పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ నవ రాత్రులను జరుపుకుందామని ఖమ్మం త్రీ టౌన్ సి.ఐ రమేష్ నిర్వాహకులకు తెలిపారు.రాబోవు వినాయక చవితి పండుగను ఖమ్మం త్రీ టౌన్ లో సిఐ రమేష్ ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలు తెలిపారు.గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని.గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారం తెలపాలన్నారు.ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి.వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలు ష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకో వాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగిం చాలి.మండపాల్లో ఎట్టిపరిస్థితుల్లోను డిజేలను ఏర్పాటు చేయరాదు.గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మం డపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలం టీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం,అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలన్నారు .పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. ప్రతి మండపం వద్ద విధిగా సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలిమండప నిర్వాహకులు పోలీసు వారి సూచనలను తప్పనిసరిగా పాటించవలెనన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న.... ఎంఎల్ఏ మట్టా,మువ్వా





సత్తుపల్లి సెప్టెంబర్8 ప్రజా జ్యోతి. : వినాయక చవితి పర్వదినం సందర్భంగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పట్టణములోని రామాలయ ప్రాంగణములో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబులు ప్రారంబించినారు. అనంతరం పట్టణంలోని హనుమాన్ నగర్, పట్టణ శివారులో గల గణపతి విగ్రహాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాంప్రదాయాలకు, ప్రత్యేకంగా తొమ్మిది రోజులు మంచిగా పూజలు చేసి, అందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో, దినదిన అభివృద్ధి చెందాలని కోరినారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు), మానుకోట ప్రసాద్, రఫీ,మట్టా చెన్నారావు,గాదె చెన్నారావు, యూనిస్ ,కమల్ పాషా, మణి,గణేష్,వాసవి క్లబ్ బాధ్యులు వందనపు సత్యనారాయణ,పసుమర్తి గోపాలరావు, సోమిశెట్టి శ్రీధర్, రతికంటి సత్యనారాయణ, పోలిశెట్టి శ్రీ శివకుమార్, గుండు శ్రీనివాసరావు, గుండు ఉమామహేశ్వరరావు, గంగిశెట్టి జగదీష్, కొత్తూరు కోటేశ్వరరావు, సాయి,నాగరాజు,నాని, దోసపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ చర్యలతో పరిస్థితులు యధాస్థితికి వస్తున్నాయి



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: ముంపు ప్రాంతాల్లో మమ్మరంగా పారిశుద్ధ్య చర్యలు చేపడుతు న్నట్లు, ప్రభుత్వ చ ర్యలతో పరి స్థితులు యధాస్థితికి వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. పట్టణ ప్రాంతంతో పాటు, గ్రామీణ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టి, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం రూ రల్ మండలం పెద్దతాండ, పోలేపల్లి, తనగంపాడు, కస్నాతండా, తీర్థాల గ్రామాల్లోని పలు ప్రాంతాలు భారీ వరాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయాయని ఆయన అన్నారు. 65 మంది పంచాయతీ కార్యదర్శులను ముంపు ప్రాంతాలకు కేటాయించామన్నారు. పంచాయతీ కార్య దర్శులను వారికి కేటాయించిన ప్రాంతంలోనే నిరంతరం అందుబాటులో ఉంటూ బాధితులకు సేవలకై ఆదేశాలిచామన్నారు. 195 మంది పారిశుద్ధ్య కార్మికులు, అదనంగా 327 మంది ప్రయివేటు, ఇతర కార్మికులను సేవలకు ఏర్పాటుచేసామన్నారు. 62 ట్రాక్టర్లు, 36 ట్రాక్టర్ ట్యా%శీ%కర్లు, 31జేసిబిలు, 31 దోజర్లు పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య పనులకు వినియోగించినట్లు ఆయన తెలిపారు. వ్యర్థాల తొలగింపు, దోమల నియంత్రణ కు బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ చల్లడం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. నష్ట అంచనాలకు టీముల ఏర్పాటుచేసి, సర్వే ప్రక్రియ చేపట్టినట్లు ఆయన అన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటుచేసి, ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా కేంద్రాలకు తరలింపు, పునరావాస కేంద్రాల్లో టిఫిన్, భోజనాలు, శుద్ధమైన త్రాగునీరు, ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి బాధితులకు సేవలు అందిస్తున్నట్లు ఆయన. ఇండ్ల వద్ద సాధారణ పరిస్థితులు ఏర్పడు వరకు పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందవచ్చున్నారు. ముంపు బాధితులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని కలెక్టర్ అన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన బాధితులకు న్యాయం చేస్తాం...

**వాగులు, వంకలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి.**

**నష్టపోయిన రైతులను ఆదుకుంటాం...**

**నష్టం అంచనా వెయ్యాలని ఆదేశాలు ఇచ్చాం..**

**ముంపుకు గురైన పంట పొలాలను, రోడ్లను పరిశీలించిన.**

**డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క.**









చింతకానిసెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లాలో గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వచ్చిన వరదల వల్ల మునిగిపోయి ఇల్లు, సర్వం కోల్పోయిన ప్రతి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని తెలంగాణ డిప్యూటీ సీఎం ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం మండల పరిధిలో మత్కేపల్లి నామవరం మున్నేటి బ్రిడ్జి పక్కన ఉన్న ముంపుకు గురైన పంట పొలాలను, వరదలు వల్ల తెగిపోయిన చెరువు కట్టలను, రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మొత్తం అతలాకుతలం ఆవుతుంది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రజలు బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. భారీ వర్షాల వచ్చిన వరదలు కారణంగా చాలామంది రైతులు పంటలు నష్టపోయి ఉన్నార. దీనితో ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇప్పటికే అధికారులకు పంట నష్టం అంచనా వేయాలని ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆయనే స్వయంగా గ్రామ గ్రామాలు తిరిగి ఆదివారం ఉదయం నుంచి జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ, వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ, వారి ఇబ్బందులు తీర్చేందుకు అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగుతున్నారు. గండ్లు పడ్డ రహదారి గోడ పైనుంచి ముందుకు వెళుతూ, నీట మునిగిన పంట పొలాలని పరిశీలిస్తున్నారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం వద్ద ఉద్ధృతంగా ప్రవహిస్తున్న గట్టు బంధం చెరువు ప్రవాహం వల్ల మతికేపల్లి తిరుమలాపురం రహదారి మీద భారీగా గండ్లు ఏర్పడ్డాయి. రోడ్డు ఎక్కడికక్కడికి కోతకు గురైన వాటిని ఆయన పరిశీలించారు. తుమ్మలమ్మ చెరువు, మూడు నేరడ చెరువులు, చిన్నగోపతి, లచ్చగూడెం, నల్ల చెరువులకు వరద పోటెత్తడంతో మత్కేపల్లి గచ్చిబండ్గం వద్ద ఆ నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. ఒకవైపు భారీ వర్షం కురుస్తున్న పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్న వీటన్నింటినీ లెక్కచేయకుండ ఆయా ప్రాంతాలను నేరుగా వెళ్లి పరిశీలన చేశారు. వరద ఉద్ధతకి జరిగిన మొత్తం నష్టాన్ని వెంటనే అంచనాలు వేసి నివేదికల సిద్ధం చేసి పంపాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మతికేపల్లి గ్రామంలో గురైన ఇండ్లను కూడా ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మడిపల్లి భాస్కర్ కొప్పుల గోవిందరావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగార్జున ఎంపీపీ. పూర్ణయ్య మహిళ సంఘం మండల అధ్యక్షురాలు తన్నీరు ప్రగతి ,హరీష్ వైరా ఏసిపి ఎస్ కే రెహమాన్ సీఐ సాగర్ చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల మీరా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నార

# అకాల వర్షాలకు కొట్టుకుపోయిన చేతికొచ్చిన మిర్చినారు





## అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతుల ఆవేదన

బోనకల్,సెప్టెంబర్ 08,ప్రజాజ్యోతి: మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన కోలేటి జనార్ధన్ తన వ్యవసాయ పొలంలో మిర్చి నాటేందుకు 94500 లు ఖరీదు చేసే 120 మిర్చి ప్యాకెట్లును నారు మాడులుగా పోయడం జరిగింది. అదే గ్రామానికి చెందిన కొత్తపల్లి పరశురామ్ 33250రూపాయలు ఖరీదు చేసే 55 మిర్చి ప్యాకెట్లును నారు మడులుగా పోసి పెంచడం జరిగింది. మరో వారం పది రోజుల్లో మిర్చి తోట వేసేందుకు ఇరువురు రైతులు సిద్దం అయ్యారు. ఇంతలోనే తూఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వారి యొక్క మిర్చినారు అంతా కొట్టుకుపోయినట్లు వారు తెలిపారు. వేలకు వేలు పెట్టుబడి పెట్టి పెంచిన మిర్చి నారు పూర్తిగా కొట్టుకు పోవడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కొట్టుకుపోయిన మిర్చినారు మడులను వ్యవసాయ విస్తరణ అధికారి,గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామ పెద్దలు పరిశీలించినట్లు రైతులు తెలిపారు. అధికారులూ స్పందించి తమకు న్యాయం చేయాలని ఇరువురు రైతులు కోరుతున్నారు.

# రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ వితరణ




ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 7, ప్రజా జ్యోతి: మన ఖమ్మం కోసం – మనం.. సేవా కార్యక్రమంలో భాగంగా మున్నేరు వరద భాదితుల సహాయార్థం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోట్ పుస్తకాలు, విద్యా సామాగ్రి (స్టేషనరీ) లను ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీసీలకు సముచిత స్థానం కల్పించిన కాంగ్రెస్ పార్టీ...మట్టా చెన్నారావు.



సత్తుపల్లి సెప్టెంబర్8 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్, పిసిసి చీఫ్ గా బీసీలకు సమచిత స్థానం కల్పించింది అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మట్టా చెన్నారావు ఆదివారం అన్నారు. గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని, నియమ, నిబద్ధతతో పనిచేస్తూ, ఉన్నటువంటి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇలాంటి పదవీయటం హర్షణీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు, బీసీల పట్ల ఎంత అభిమానం ఉందో తెలియజేయుటకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఆయనకు బీసీల అందరి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పిహెచ్సిలను సందర్శించిన డిఎంఅండ్హెచ్ఓ.



ముదిగొండ సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి) : మండల కేంద్రమైన ముదిగొం డ,వల్లభి, పిహెచ్సిలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్చార్జి అధికారి వరికూటి సుబ్బారావు ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా పిహెచ్సిలలో పలు రికార్డులను పరిశీలించి వైద్యాధికారులతో ఆయన మాట్లాడారు. వాన,వరదలు కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు ఆయన చెప్పారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించాలన్నారు. వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సెలవులు ఎవరికి మంజూరు చేయొద్దని ఆయన ఆదేశించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు,సలహాలు జిల్లా వైద్యాధికారి వరికూటి సుబ్బారావు వైద్యాధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో పిహెచ్సిల వైద్యాధికారులు అంకం అరుణాదేవి, కె ధర్మేందర్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ముదిగొండ తాసిల్దార్ గా సునీత ఎలిజిబెత్.



ముదిగొండ సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన ముదిగొండ నూతన తాసిల్దార్ గా సునీత ఎల్జిబెత్ ఆదివారం బాధ్యతల చేపట్టారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న సునీత తాసిల్దార్ గా పదోన్నతి పొంది ముదిగొండ తాసిల్దార్ గా వచ్చారు.ఇక్కడ ఇన్చార్జి తాసిల్దార్ గా పనిచేసిన తిరుమల కరుణాకర్ రెడ్డి తిరిగి బోనకల్ కు వెళ్లారు. ఈసందర్భంగా తాసిల్దార్ సునీత ఎల్జిబెత్ మాట్లాడుతూ మండలంలోని ప్రజా,భూసమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

## గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం వాడుకపై శిక్షణ





శిక్షణ ఇస్తున్న రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు

బోనకల్, సెప్టెంబర్ 08, ప్రజా జ్యోతి: ాటిచెట్టు ఎక్కి వృత్తి చేస్తున్నప్పుడు ప్రమాదాలు నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం శిక్షణ కార్యక్రమం బోనకల్లు మండల కేంద్రంలోనీ తాటివనంలో నిర్వహించడం జరిగింది. గీత కార్మికులందరూ కాటమయ్య రక్షణ కవచం వాడి ప్రమాదాలు నివారించడానికి ఈ శిక్షణలో పాల్గొనాలని అన్నారు.ఇట్టి కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్ మండల అధికారి శ్రీనివాస్ గారు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది రాధాకృష్ణ, రియాజ్, గోపి, ట్రైనర్స్ నోముల వెంకన్న ,ఆలూరు కోటయ్య, మొక్క నాగేశ్వరావు, ఆకుల రమేష్ ,అనంతల చంద్రయ్య ,వంగ పవన్, గ్రామ  గీత కార్మికులు పాల్గొనడం జరిగింది .

# ప్రతీ ఇంటికి వరద సాయం.

**బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటిది**
**క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**
**తీర్థాల గ్రామంలో బాధిత కుటుంబాలకు నిత్యావసరాల పంపిణీ**







ఖమ్మం రూరల్ సెప్టెంబర్ 08 ప్రజా జతి :  పాలేరు నియోజకవర్గంలో వరద ముంపునకు గురైన ప్రతి ఇంటికీ వరదసాయం అందిస్తామని, బాధితులందరినీ ఆదుకునే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఇస్తున్న నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా విస్తారంగా వర్షాలు పడటంతో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాలు మున్నేరు ముంపునకు గురయ్యాయన్నారు. నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రెండు మూడు రోజుల్లో ఆసరా అందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సాయంతో పాటు మంత్రి పొంగులేటి సాయం కూడా బాధిత కుటుంబాలకు అందుతుందని హామీ ఇచ్చారు. అనంతరం తీర్థాల కూడలి సమీపంలోని మున్నేరు వరద ఉధృతి తీరు పరిశీలించారు. క్రమక్రమంగా ఉధృతి తగ్గుతుందని ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఇన్ స్పెక్టర్ ముస్కా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, బోడా వెంకన్న, కృష్ణయ్య, మంజ్యా, సేవియా, భద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

---

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు



-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మున్నేరు వరద బాధితులకు నిత్యవసర సరుకుల కిట్లు అందజేసిన హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజేస్ అసోసియేషన్ అందజేసింది. సుమారు రూ. 3 కోట్లతో మొత్తం 10,000 కిట్లు అందజేసిన HYSEA .కిట్లతో హైదరాబాద్ నుండి ఖమ్మంకు పంపించారు.



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజాజ్యోతి: గత వారం కురిసిన భారీ వర్షాలకు మున్నేరు వాగు పొంగి ఖమ్మం పట్టణంలోని చాలా ప్రాంతాలు ముంపునకు గురి అయ్యాయి. ప్రజలు చాలా రకాలుగా నష్టపోయారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటున్న సమయంలో ప్రైవేట్ సంస్థలు కూడా తమ వంతు బాధ్యతగా ప్రజలకు నిత్యవసర సరుకులు అందజేస్తు వారి మానవతా  దృక్పథాన్ని చాటుతున్నారు. వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి సూచనల మేరకు, ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజేస్ అసోసియేషన్ వారు ఖమ్మం మున్నేరు వరద బాధితుల కోసం తమ సంస్థ తరపున నిత్యవసర కిట్లు అందచేయడం జరిగింది. రూ. 3000 విలువ చేసే ఈ కిట్లలో ప్రజలకు కావాల్సిన బియ్యం, పప్పులు, నూనే ప్యాకేట్లు, చక్కెర, ఉప్పు, కారం లాంటి నిత్యవసర సరుకులతో పాటు టవల్స్ కూడా కిట్లలో పెట్టి పంపడం జరిగింది. మొత్తం 3 కోట్ల రూపాయలతో 10,000 కిట్లను ఈ రోజు సెక్రటేరియేట్ ప్రాంగణం నుంచి ఖమ్మంకి వాహనాలు బయలుదేరడం జరిగింది. ఖమ్మంకు చేరిన వెంటనే ఈ కిట్లను వరద భాదితులకు సక్రమంగా అందేలా ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా జిల్లా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట సమయంలో మంత్రి శ్రీధర్ బాబు గారి చొరవతో కిట్లు సరఫరా చేయడానికి ముందుకు వచ్చిన %న్మాజూూ% ప్రతినిధులకు ప్రభుత్వం తరపున, ఖమ్మం ప్రజల తరపున ధన్యావాదాలు తెలియజేయడం జరిగింది. ఈ ఆపత్కాలంలో మరిన్ని ప్రైవేట్ సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ప్రజలను ఆదుకోవడములో ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అధికారులను అప్రమత్తంగా హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఆదేశాలు.

**జిల్లా రెడ్ అలర్ట్ తో సింగరేణి మండలంలో ముందు జాగ్రత్త చర్యలు.**

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**



కారేపల్లి, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: గత వారం రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సింగరేణి మండల ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్, మండల అధికారులకు ఆదివారం ఫోన్లో ఆదేశించారు. తహసిల్దార్ ఎస్. సంపత్ కుమార్, ఎంపీడీవో ఎమ్. రమేష్, ఎస్సైఎన్. రాజారామ్ లకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఫోన్ చేసి, భారీ వర్షాలకు మండలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, అవసరమైన వారికి తగిన సహాయక చర్యలు తీసుకోవాలని మండల సాయి అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎమ్మార్వో ,ఎంపీడీవో ,ఎస్సైలు బుగ్గవాగు బాధితులైన పేరుపల్లి కెసిఆర్ కాలనీవాసులను కాలనీ నుండి గ్రామంలోని పాఠశాలకు తరలించి, రాత్రి వారికి కావలసిన భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాను రెడ్ అలర్ట్ గా ప్రకటించిన నేపథ్యంలో మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన నలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, మండల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామన్నారు. వైరా ఎమ్మెల్యే, ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శులను అందుబాటులో ఉంచామని, వినాయక మం డపాల వద్ద నిర్వాహకులకు, భక్తులకు తగిన జాగ్రత్తలు సూచించామన్నారు . ప్రజలందరూ అనవసర ప్రయాణాలు మానుకొని, ఇళ్లలోనే ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, వాగులు, వంకలు, చెరువులు, ప్రవాహాల వద్దకు సెల్ఫీల కోసం వెళ్లి, ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు. మండల అధికారులు అందరం ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని, మండలంలోని గ్రామాలలో ఎక్కడైనా వరద ముంపు ప్రమాదం ఉంటే, అలాంటి గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తామని తెలిపారు. ఎప్పటికప్పుడు తమకు సమాచారం అందించాలని కార్యదర్శులకు సూచించామన్నారు .అదేవిధంగా పేరుపల్లి బుగ్గ వాగు, గంపెళ్ళ గూడెం, గాంధీ పురం భూపతిరాయని చెరువు, తొడితల గూడెం పెద్ద చెరువు, కమలాపురం, చిన్నమడం పల్లి గ్రామాల రహదారుల వద్ద వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నందున ఆయా మార్గాల్లో వాహనదారులు ప్రయాణాలు చేయవద్దని సూచించారు. ముఖ్యంగా ఎవరూ చేపల వేటకు వెళ్లవద్దని, మండల ప్రజలకు సూచించారు.

## మహేష్ గౌడ్ కి అభినందనలు తెలిపిన తుమ్మల



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజాజ్యోతి:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎంపికైన మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి అభినందనలు తెలియజేసిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మునుముందు మరింత ముందుకు సాగుతుందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తుందని, ప్రజా సమస్యలు పరిష్కార దిశగా పార్టీ మరింత చురుకైన పాత్ర పోషించి ప్రజల అభిమానాలు చూరగొంటుందని ఆశాభావంను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యక్తం చేశారు.

## విద్యాసంస్థలకు నేడు సెలవు: జిల్లా కలెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 8,ప్రజా జ్యోతి: మున్నేరు పరివాహక ప్రాంతంలో గల ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని అన్ని యాజమాన్య విద్యాసంస్థలకు నేడు (సోమవారం) సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మిగిలిన మండలాలలోని విద్యాసంస్థలు నేటి నుండి యథావిధిగా పనిచేస్తాయని కలెక్టర్ ఆ ప్రకటనలో అన్నారు. మండల విద్యాధికారులు తదనుగుణముగా చర్యలు తీసుకొనవలసినదిగా కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు.

## వరద బాధితుల సహాయార్థం బట్టల సేకరణ



**దంతాల సుధాకర్**

కల్లూరు సెప్టెంబర్ 08(ప్రజా జ్యోతి) :ఖమ్మం వరద బాధితుల సహాయార్థం చెన్నూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ ఆధ్వర్యంలో కల్లూరు,చెన్నూరు గ్రామాలలో బట్టల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.మైక్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ దాదాపు 210 చీరలు,230 ప్యాంట్ లు,220 షర్టులు,చిన్నపిల్లలు బట్టలు 180 వరకు సేకరణ జరిపి వీటిని ఖమ్మం వరద బాధితుల సహాయార్థం పంపించబోతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా దంతాల సుధాకర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బట్టలు సేకరణ చేపట్టడం జరిగిందని,తమ దగ్గర అదనంగా ఉన్న బట్టలను వరద బాధితులకు ఇచ్చి కొంత సహాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కోడిసాన విజయ కుమార్,ఇమ్మడి చిన వీరభద్రరావు,సత్య నాగ స్వచ్ఛంద సేవా సొసైటీ అధ్యక్షుడు కావేటి రాధాకృష్ణమూర్తి పాల్గొని బట్టలు సేకరించుటకు సహకరించారు.ఇమ్మడి చిన వీరభద్ర రావు,ఉదయ లక్ష్మీ, నాళ్ళ శ్రీనివాసరావు,రమాదేవి,దిగుమర్తి శిరీష,శ్రీను,చారుగుండ్ల మురళీ కృష్ణ,శ్రీదేవి,వేంకటేశ్వర క్లాత్ షో రూం,(కొత్త బట్టలు దాత) ,నాళ్ళ నరసింహారావు,సుభద్ర,కాడి సాన విజయకుమార్,కొడవాటి పుల్లారావు,అంజలి,ఏలూరి రమ్య తదితరులు దుస్తులు అందించారు.

## నాగుల్ మీరా కుటుంబానికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన భాగం



బోనకల్, సెప్టెంబర్ 08 ,ప్రజాజ్యోతి:మండల పరిధిలోని గోవిందాపురం(ఎ) గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా గత సంవత్సరం విద్యుత్ షాక్ తో చనిపోవడం జరిగింది.ఆదివారం మండల పర్యటనకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కార్యక్రమంలో నాగుల్ మీరా భార్య షేక్ షాహినాకు అదే గ్రామానికి చెందిన భాగం నాగేశ్వరరావు తన తండ్రి భాగం నాయుడు,చెల్లెలు బాలినేని విమల జ్ఞాపకార్థం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు.మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,ఆర్ఐ జి లక్ష్మణ్,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్,మండల పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు కర్నాటి రామకోటేశ్వరరావుల సమక్షంలో వారికి అందజేశారు.విద్యుత్ ప్రమాదంలో మరణించిన నాగుల్ మీరా కుటుంబానికి న్యాయం చేయాలని అతని కుటుంబ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనీ కోరగా భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ ఏడీకి పరిశీలించాలని సుచించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు ఎస్సీ సెల్ అధ్యక్షులు గండమాల రాయప్ప ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రభుత్వ సాయం



ఎర్రుపాలెం, సెప్టెంబర్ 8, ప్రజాజ్యోతి :ఇటీవల కురిసిన భారీ వర్షాలవల్ల సంభవించిన వరదలతో ఎర్రుపాలెం మండలం భవానిపురం (అగ్రహారం) గ్రామానికి చెందిన మలిసెట్టి సాంబశివరావు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో కొట్టుకుపోయి మృతిచెందడం జరిగింది. మృతుడు కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల చెక్కును ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మృతుని తల్లిదండ్రులకు మలిశెట్టి రాఘవరావు భార్య జ్యోతి కి అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ , నల్లమల్ల వెంకటేశ్వరావు, ఎర్రుపాలెం ఏవో రాధా , మండల తాసిల్దార్ మన్నె ఉషా శారద, ఎంపీడీవో సురేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండ నరసింహ రావు, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, డిసిసిబి అధ్యక్షులు ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, అనుమోలు కృష్ణారావు, క్లస్టర్ ఇంచార్జ్ లు యన్నం పిచ్చిరెడ్డి, పిల్లి బోస్ బాబు, కంచర్ల వెంకటనర్సయ్య, గుడేటి బాబురావు, టౌన్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, బీసీ సెల్ పాండు రంగారావు, కిషన్ కేత్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటనారాయణ, బొర్రా నారాయణ, ఎస్ సి సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీను, వివిధ హోదాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సాంబ మసూరి బియ్యం పంపిణీ





ఖమ్మం సెప్టెంబర్ 8 ప్రజాజ్యోతి. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలైన బొక్కల గడ్డ.. సారధి నగర్ ప్రాంతంలో ముంపు వాసులకు తమ వంతు సహాయంగా 500 మంది కుటుంబాలకు సాంబ మసూరి బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు ఖమ్మం పట్టణ వాస్తవ్యులు. చెడే జనార్ధన్ ..ఉష.. కాజా రవికుమార్ .. సుజాత.. నీలి శెట్టి వెంకటేశ్వర్లు సౌమ్య.. కుటుంబ సభ్యుల సహాయ సహకారంతో ఈ యొక్క కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం తరఫున వితరణ గావించినారు.. ఈ సందర్భంగా సిద్ధంశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ వరద బాధితులకు మా వంతు సహాయంగా మీ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించాం దాతల సహకారంతో ఇంకా మరికొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో.. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు సిద్ధంశెట్టి నాగమణి.. లగడపాటి వెంకటేశ్వర్లు. వేల్లంపల్లి వెంకట సుబ్బారావు. కోదుమూరు భద్రయ్య..వేముల సుధీర్ బాబు... ప్రతాపని రాజశ్రీ.. రంగా వెంకటప్పయ్య.. మరియు సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ



ఖమ్మం సెప్టెంబర్ 8 ప్రజా జ్యోతి. : మాల మహానాడు చింతకాని మండల అధ్యక్షులు దామాల రవి సహకారంతో ఖమ్మం నగం పాలక సంస్థ పరిధిలోని దంసలాపురంలో మాల మహానాడు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, మాల మహానాడు నాయకులు కామ ప్రభాకర్ కొట్టే నాగేందర్, వుల్లోజి రమేష్, జెట్టి నవీన్ బాబు, అమర్లపూడి మంగయ్య. పంగ గోపయ్య, మద్దెల రవీందర్, కుమ్మరి నరేష్ ఊటుకూరి శివ దాస ఉపేందర్ బండి మోష జూపూడి వాసు నోము నరసింహారావు ఫణతి యోహన్ ,మేకల అంజలి తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటా





ముష్టికుంట్ల పర్యటనలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

బోనకల్,సెప్టెంబర్08,ప్రజా జ్యోతి:ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో బీసీ కాలనీలో ఇళ్లలో వరద నీరు చేరడంతో వరదమయమై బీసీ కాలనీ వాసులకు తీవ్ర నష్టం వాటిల్లింది. దీనిలో భాగంగా ఆదివారం ముష్టికుంట్ల గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటించి వరద ముంపుకు గురైన బాధితులను పరామర్శించి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు, గ్రామస్తుల కోరిక మేరకు వరద ముంపుకు గురికాకుండా ఆర్ అండ్ బి రోడ్డు వెంబడి డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే స్పందించి అంత ఎస్టిమేట్ వేసి పంపాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ముష్టికుంట్ల గ్రామంలో పల్లె దవాఖాన శిథిలావస్థకు చేరడంతో దాని చుట్టూ నీరు చేరి కూలిపోయే ప్రమాదం ఉన్నందున డిప్యూటీ సీఎం భట్టి దృష్టికి నాయకులు తీసుకెళ్లగా వెంటనే భట్టి అధికారులను వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైతే పల్లె దవ ఖానా నూతన భవనముకు పూర్తిగా ఎస్టిమేట్స్ వేసి పంపిం చాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ప్రజలు వివిధ సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య సైదా నాయక్,చేబ్రోలు వెంకటేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు,బీపీ నాయక్, షేక్ జానీ,భూక్య బద్రు నాయక్, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్పందించి అన్నదాతలను ఆదుకోవాలి

క్షేత్ర స్థాయిలో పంట పొలాలు పరిశీలించాలి

పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం రైతులకు చెల్లించాలి

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం డిమాండ్



ఎర్రుపాలెం, సెప్టెంబర్ 8, ప్రజాజ్యోతి : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో గత పది రోజులు నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వరద ముంపుకు పంట పొలాలు నీట మునిగి రైతులకు భారీ నష్టాన్ని తెచ్చిపెట్టిందని వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందేలాగా సహకరించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనంలో ఆంగోతు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పొన్నం మాట్లాడుతూ మూడు రెవెన్యూ గ్రామాలకు ఒక విస్తరణాధికారి మాత్రమే విధులు నిర్వహిస్తుండటంతో ముంపుకు గురైన పంటలను పరిశీలించడంలో సాధ్య పడటం లేదని సంబంధిత శాఖ అధికారులను పంటలను పరిశీలించడానికి ఎక్కువమందిని ఏర్పాటు చేసి రైతులందరికీ న్యాయం జరిగేలాగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సగ్గుత్తి సంజీవరావు, షేక్ నాగుల మీరా, నాగులవంచ వెంకట్రామయ్య, కూడెల్లి నాగేశ్వరరావు, దూదిగం బసవయ్య, కోటి సుబ్బారెడ్డి, శ్యామలరావు, నక్క పుల్లారావు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై ఉప ముఖ్యమంత్రి భట్టికి ఫిర్యాదు



కరెంటు మీటర్ దరఖాస్తుపై సంతకం కావాలంటే 3000 వేలు డిమాండ్ చేసిన లైన్ ఇన్స్పెక్టర్

వినియోగదారున్ని తప్పుదోవ పట్టించిన ఏఈ పై తగిన చర్యలు తీసుకోవాలని

ఫిర్యాదు చేసిన రావినూతల గ్రామవాసి గూగులోత్ మురళి

బోనకల్,సెప్టెంబరు 08,ప్రజాజ్యోతి: సెకండ్ క్యాటగిరి మీటర్ కోసం రావినూతలకు చెందిన గుగులోతు మురళి దరఖాస్తు చేసుకోగా లైన్ ఇన్స్పెక్టర్ ఆన్లైన్ విధానం వచ్చిన తర్వాత కరెంటు స్తంభం నుంచి 30 మీటర్ల లోపు ఉంటేనే కనెక్షన్ ఇస్తామని లేకపోతే 3000 రూపాయలు ఇస్తే దరఖాస్తు పై సంతకం పెడతానని డబ్బులు అడిగాడు నేను ఇవ్వలేనని అనడంతో ఏ ఈ తో మాట్లాడుకోండి అని చెప్పడంతో ఏఈ వద్దకు వెళ్లడంతో ఇవ్వడం కుదరదని తమ సంతకం లేకపోయినా ఆన్లైన్ చేసుకోవచ్చు అని వినియోగదారుడు అయినటువంటి మురళి ని తప్పుదోవ పట్టించారు, బోనకల్ మండల పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం కు డబ్బులు అడిగినా లైన్ ఇన్స్పెక్టర్ పై, వినియోగదారుని తప్పుదోవ పట్టించిన ఏఈ

# పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండడం లేదంటున్న స్థానికులు

బోనకల్,సెప్టెంబరు 08,ప్రజాజ్యోతి:మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి దామర్ల కిరణ్ ఆదివారం విధులకు హాజరు కాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామ ప్రజలు తెలియజేశారు. విధులకు వచ్చి ఉదయం, మధ్యాహ్నం సంబంధించి రిజిస్టర్లో సంతకం చేసి ఆ తర్వాత పంచాయతీ కార్యాలయంలో సీట్లో లేకుండనే టైం కాకముందే హుటా హుటిన వెళ్ళిపోతారు. గ్రామ ప్రజల సమస్యలు తీర్చవలసిన పంచాయతీ కార్యదర్శి సరైన సమయానికి పంచాయతీ కార్యాలయంలో లేకపోవడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ కార్యదర్శిపై కొందరు జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశారు. స్థానికులు కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో చాలా సేపు ఎదురుచూసి స్థానిక ఎంపీడీవో కి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లుతుండడంతో వివిధ గ్రామాల ప్రజల అతలాకుతలమై ఇబ్బంది పడుతుంటే ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీలోనే ఉండాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామాలలో ఎంత వర్షపాతం పడుతుందో తెలియజేయాలని,వాగులు వంకలు నిండిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని ఎవరు ఫోన్ చేసినా ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులకు




తెలియజేశారు.కానీ మండల కేంద్రంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి దామల్ల కిరణ్ అందుబాటులో ఉండట్లేదని ప్రజావాణి కార్యక్రమంలో కూడా కనిపించడం లేదని గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.అదేవిధంగా మండల కేంద్రమై ఉండి కూడా గ్రామంలో పారిశుధ్యం పై శ్రద్ధ చూపటం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి సంతకం కోసం గ్రామపంచాయతీ కార్యాలయంకు వచ్చి అడిగితే పంచాయతీ కార్యదర్శి లేరు అంటూ వర్కర్లు చెబుతున్నారు. దీనితో గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి లేకపోవడంతో ఆయన సంతకాన్ని గ్రామపంచాయతీ వర్కర్ పెట్టి పంపిస్తున్నాడంటూ గ్రామ ప్రజలు అంటున్నారు.ఏ ఒక్క మండల పరిషత్ సమావేశాలకు హాజరు కావడం లేదని అతనిపై ఆరోపణలు కూడా ఉన్నాయి.అతనిపై మరల జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామంటూ గ్రామ ప్రజలు తెలియజేశారు.

# రాకాసి తండా వరద నిర్వాసితులకు అండగా నిలిచిన మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ




తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి : తిరుమలాయ పాలెం మండలం రాకాసి తండాలో 70 కుటుంబాల వారు అకాల వర్షాల కారణంగా ఆకేరు వరద ప్రభావానికి గురై సర్వం కోల్పోయారు ప్రభుత్వ అధికారులు ఎలాంటి ప్రాణహాని జరగకుండా అట్టి నిర్వాసితులను సురక్షిత ప్రాంతమైన జల్లేపల్లి గ్రామానికి తరలించినారు, గత పది రోజులుగా వారికి కావలసిన ఆహార అవసరాలు ప్రభుత్వ అధికారులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు బహుజనభ్యుదయ సంఘాలు వారికి ఆహార పదార్థాలు అందిస్తున్నారు అందులో భాగంగానే ఖమ్మం జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రతి విషయంలో మాల మహానాడు జిల్లా కమిటీ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో అనేక అభ్యుదయ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నాం అని ఈ సందర్భంగా అన్నారు అందులో భాగంగానే ఈరోజు రాకాసి తండా నిర్వాసితులకు భోజన కార్యక్రమం నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో అండగుంటామని తెలియజేసినారు ప్రముఖ హైకోర్టు న్యాయవాది పళ్ళ రాజశేఖర్ మాట్లాడుతూ రాకాసి తండా కుటుంబాలకు అండగా ఉంటామని అందుకనే ఈరోజు భోజన వసతి కల్పించామని ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ధైర్యంగా ఉండాలని మీకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మూటపోతుల బాబూరావు మాట్లాడుతూ పకృతి పరంగా ఏర్పడే ఈ దుర్ఘటనలను నేటి సమాజం మానవతా దృక్పథంతో కావలసిన అవసరాలు అందిస్తుందని ఈ సందర్భంగా వారికి హామీ ఇస్తూ మనోధైర్యాన్నిచ్చారు మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ రాకాసి తండా నిర్వాసితులకు మాల మహానాడు సంఘం తోడుగా ఉంటుందని తెలియజేశారు అనంతరం ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం సీనియర్ జర్నలిస్ట్ గాదరి బాబు వరద నిర్వాసితులకు అన్నివేళలా అండగా ఉంటూ మాల మహానాడు ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో తమ శక్తియుక్తులను ఒడిపి అండదండగా నిలిచినారు తదన అనంతరం మాల మహానాడు జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, కొప్పుల అశోక్ మాల మహానాడు తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు పప్పుల ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, కరాటే వేణు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర బాలగంగాధర్, జిల్లా రిపోర్టర్ పాగ యోనా, మండల కార్యదర్శి కాసిమాళ్ళ మహేంద్ర నాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి యువకుని మృతి





ఎర్రుపాలెం, సెప్టెంబర్ 8, ప్రజాజ్యోతి : మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం నారాయణపురం గ్రామానికి చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నరెడ్ల నాగకార్తీక్ రెడ్డి (17) తమ కోళ్ల ఫారం షెడ్ లో లైట్లు వెలిగించే క్రమంలో ప్రమాదవశాత్తు కరంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి నాగ మల్లేశ్వర రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వినాయకచవితి పర్వదినాన ఈ దుర్ఘటన జరగడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా భారి అన్నదాన కార్యక్రమం





కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి, చావ శివరామకృష్ణ

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి : తిరుమలయపాలెం గ్రామంలో గణేశుని ఉత్సవాల సందర్భంగా ఆదివారం బాబా యూత్ ఆధ్వర్యంలో భారి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పాల్గొని అక్కడ ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబా యూత్ కమిటీ గ్రామ నాయకులు తాటికొండ కిరణ్, పోట్ల ప్రవీణ్, దారావత్ బాబు, పర్వతనేని నాగులు, కొల్లిచలం వెంకటేశ్వర్లు, సిరిగద్దె ఉపేందర్, షేక్ సైపుద్దీన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విపత్తులు వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా ప్రజలను ఆదుకోవాలి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం, రాకాసి తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పర్యటించారు. వరద ప్రభావం గురించి బాధితులను అడిగి తెలుసుకున్న కిషన్‌రెడ్డి బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు. వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవరసం ప్రభుత్వంపైనా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విపత్తు నిధులను వినియోగించుకోని బాధితులకు నిత్యావసర వస్తువులతో పాటు తాత్కాలిక నివాసాలు కల్పించాలని కోరారు. ప్రకృతి సృష్టించిన వైఫరీత్యం అందరం కలిసి కట్టుగా ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర బృందాలు వచ్చి సర్వే చేస్తాయని తర్వాత కేంద్రం నిధులు ఇస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టాన్ని మిగిల్చిన భారీ వర్షాలు – క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు – వర్ష ప్రభావిత ప్రజలు చాలా కష్టాల్లో ఉన్నారు. వారిని పూర్తి స్థాయిలో అందరం ఆదుకోవాలి. సామాజిక సంస్థలు కానీ ప్రభుత్వాలు కానీ ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. స్టేట్ డిజాస్టర్‌కు సంబంధించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. కావాల్సినన్ని నిధులు కేంద్రం సమకూరుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రాధికారులు నష్ట సమాచారాన్ని సేకరిస్తున్నారు. పూర్తిస్థాయిలో తీసుకోవడం అయ్యాక ప్రజలకు కావాల్సినవి చేస్తారు. కిషన్ రెడ్డి, కేంద్రమంత్రి అన్నారు

రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం పని చేస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, సాయం రాష్ట్ర సర్కార్ ఎప్పుడు ఆశిస్తుందన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ సహాయం చేయకపోవడమే కాకుండా వరదతో బురద రాజకీయాలు చేస్తుందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం ఉన్న ప్రభుత్వాలు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు, కానీ ఇలాంటి విపత్తు జరిగినప్పుడు మాత్రం వాటికి అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దగ్గర సహాయం ఆశిస్తుంది. దానికి కేంద్ర మంత్రులు కానీ, ఎంపీలు కానీ రాష్ట్రానికి వారు సహాయం చేయాలని కోరుతున్నాం. ఇప్పటికి వారు సహాయం చేస్తున్నారు. మనస్ఫూర్తిగా వారికి అభినందనలు. కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్?, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, బీజేపీ కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి నరేందర్ జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ. మిరియాల విక్రం రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ఈడీ తనిఖీలు..

## రూ. 6.5 కోట్ల విలువైన బంగారం పట్టివేత

కోల్‌కతా, సెప్టెంబర్ 08: కోల్‌కతాలో వ్యాపారవేత్త స్వపన్ సాహా నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆదివారం సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 9 కేజీల బంగారాన్ని ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీనితోపాటు భారీ నగదు, పలు డాక్యుమెంట్లను సైతం ఈడీ అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ రూ. 6.5 కోట్లు ఉంటుందని వారు వివరించారు. పట్టుబడిన బంగారంపై పలు ప్రశ్నలు సంధించగా.. వాటిని సరైన సమాధానాలు స్వపన్ సాహా ఇవ్వలేదన్నారు. ఈ నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ఢిల్లీ వేదికగా జరిగే తమ విచారణకు హాజరు కావాలని స్వపన్‌కు సమన్లు జారీ చేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఈ సోదాల్లో భారీ ఎత్తున బంగారం లభించడంతో.. అందుకు సంబంధించిన పత్రాలను సైతం ఢిల్లీకి తీసుకు రావాలని ఆ సమన్లలో ఈడీ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో కోట్లాది రూపాయల బ్యాంకు మోసం కేసులో స్వపన్ సాహాపై భారీగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కోల్‌కతా మహానగరంలో సాల్ట్ లేక్‌లోని స్వపన్ సాహా నివాసంలో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు.

## గుజరాత్ గ్రామాల్లో కలకలం

**అహ్మదాబాద్:** నలుగురు పిల్లలతో సహా 12 మంది తీవ్ర జ్వరం వల్ల మరణించారు. శ్వాస తీసుకోవడంలో కూడా ఇబ్బంది కలుగుతున్నదని రోగులు వాపోయారు. అయితే రోగం ఏమిటన్నది డాక్టర్లు సైతం గుర్తించలేకపోతున్నట్లు ఆ గ్రామస్తులు ఆరోపించారు. గుజరాత్‌లోని కచ్ జిల్లాలో ఈ పరిస్థితి నెలకొన్నది.

# ఇది ప్రజల ప్రభుత్వం.. వరద బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనుకాడం

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 8, ప్రజా జ్యోతి: దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలు, చెరువుల పునర్నిర్మాణానికి అంచనాలు రూపొందించాలంటూ ఆదేశాలు వరద ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున చెక్కుల పంపిణీ ఖమ్మం జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లా మొత్తం అతలాకుతలం ఆవుతుంది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగారు. అడుగడుగునా బాధితులకు భరోసా కల్పిస్తూ.. అధికారులకు ఆదేశాలు ఇస్తూ ముందుకు వెళ్లారు. గండ్లు పడ్డ రహదారి గోడ పైనుంచి ముందుకు వెళుతూ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. శనివారం రాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా కేంద్రంలో నేరు ప్రభావిత ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆహారం వైద్యం మంచినీళ్లు అందుతున్న తీరుపై ఆరా తీశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తుందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బొక్కల గడ్డ పునరావాస కేంద్రం, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మరో మన రాష్ట్ర కేంద్రాల్లో డిప్యూటీ సీఎం ఏర్పాట్లను పరిశీలించారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఖమ్మం అర్బన్ మండలం, దోమసాలాపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. మున్నేరు కాల్వకు క్రమక్రమంగా వరద పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, చుట్టుపక్కల ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను ఆదేశించారు. వారి వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.

### ఆదివారం మధుర నియోజకవర్గంలో విస్తృత పర్యటన

భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన చేశారు.



నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి వరద బాధితులకు భరోసా ఇచ్చారు.. దెబ్బతిన్న ప్రాంతాల్లో సాహసోపేతంగా పర్యటించారు. దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలు , చెరువుల పునర్నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతి చెందిన రెండు బాధ్యత కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఆదివారం ఉదయాన్నే ముదిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.. తదుపరి చిరుమర్రి గ్రామంలో వరద నష్టం ప్రాంతాల్లో పరిశీలించారు. ముదిగొండ మండలం కమలాపురంలో నీట మునిగిన జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఆరడుగుల మేర మట్టితో నింపాలని, చదువులో దెబ్బతిన్న కాలువను పునర్ నిర్మించాలని ఆదేశించారు. అయ్యవారిపల్లె, వల్లభి గ్రామాల్లో తెగిన చెరువు కట్టలు నీట మునిగిన పంట పొలాలను తెగిపోయిన రోడ్డును పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు అంచనాలు రూపొందించాలని, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

చింతకాని మండలం మత్కేపల్లి నామవరం వద్ద ఉదృతంగా ప్రవహిస్తున్న గట్టు బంధం చెరువు ప్రవాహం వల్ల మతికేపల్లి తిరుమలాపురం రహదారి మీద భారీగా గండ్లు ఏర్పడ్డాయి రోడ్డు ఎక్కడికక్కడికి కోతకు గురైన రోడ్డును పరిశీలించారు.

వాగుల నుంచి వంకల నుంచి ఉద్ధతంగా ప్రవహిస్తున్న నేటితో చెరువులు ఎక్కడికి అక్కడికి కట్టలు తెగతున్నాయి.

తుమ్మలమ్మ చెరువు, మూడు నేరేడు చెరువులు, చిన్నగోపతి, లచ్చగూడెం, నల్ల చెరువులకు వరద పోటెత్తడంతో మ తికేపల్లి



గచ్చిబండ్గం వద్ద ఆ నీళ్లు పొంగిపొర్లుతున్నాయి.

ఒకవైపు భారీ వర్షం కురుస్తున్న పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్న వీటన్నింటినీ తోసి రాజని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయా ప్రాంతాలను నేరుగా వెళ్లి పరిశీలన చేశారు.

వరద ఉధృతికి జరిగిన మొత్తం నష్టాన్ని వెంటనే అంచనాలు వేసి నివేదికల సిద్ధం చేసి పంపాలని ఉన్నతాధికారులను ఉప ముఖ్యమంత్రి మట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. మతికేపల్లి గ్రామంలో గురైన ఇండ్లను కూడా ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిశీలించారు. మధిర మండలం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం భవన మరమ్మతులు, వైద్య సామాగ్రి, డాక్టర్ల నియామకానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధుర మండలం చిలుకూరు పరిధిలో వైరా, కట్టలేరు కలిసి ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్డుపై రెండు అడుగుల ఎత్తులో నీళ్లు ప్రవహిస్తున్న ముఖ్యమంత్రి రోడ్లపై నడుచుకుంటూ పరిశీలించారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయి కన్నుమూసిన మధుర నియోజకవర్గంలోని దెందుకూరు గ్రామవాసి నన్నెబోయిన పద్మావతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పక్షాన ఐదు లక్షల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం అందజేశారు. ఇదే తరహాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయి మృతి చెందిన ఎర్రుపాలెం మండలం భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబానికి 5 లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# నష్టం ఆధారంగా పరిహారం ఇవ్వాలి

-మొదటిపేజీ తరువాయి

ఓదార్చే ప్రయత్నం చేశారు. పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్న కూనంనేని వరదల కారణంగా ఇండ్లలో జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించారు. దుప్పట్ల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ కనీవినీ ఎరుగని విపత్తు సంభవించిందని విపత్తుకు అనుగుణంగా ప్రభుత్వం కూడా తగు రీతిలో స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరివాహక ప్రాంతాలలో భూములకు విపరీతమైన నష్టం జరిగిందని పంటలు కొట్టుకుపోవడమే గాక భూమి సాగుకు పనికి రాకుండాపోయిందని, పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తే తప్ప తిరిగి. ఆ భూముల్లో సాగు చేసే పరిస్థితి లేదని కూనంనేని తెలిపారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పంట నష్టం అంచనాతో పాటు భూములకు జరిగిన నష్టాన్ని కూడా అంచనా వేసి తిరిగి సాగుకు అనుకూలంగా మార్చుకునేందుకు రైతులకు ఆర్థిక సాయం చేయాలని సాంబశివరావు కోరారు. ప్రభుత్వం ఇచ్చే రూ. 10వేలు ఎందుకు సరిపోవని దీనిపై పునరాలోచన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కొన్ని ఇండ్లలో పేద, -మధ్యతరగతి ప్రజలు స్వరం కోల్పోయారని వారికి బాసటగా నిలవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. -పరిహారం విపత్తు సమయంలో పరిహారం ప్రకటించే ముందు పాత పద్దతులను సవరించాని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ వరద నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కూనంనేని డిమాండ్ చేశారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ. 5,438 కోట్ల నష్టం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసిందని నష్టపోయిన ప్రాంతాలకు తక్షణ సాయం ప్రకటించాలని కూనంనేని కోరారు. తెలంగాణ విషయంలో వివక్ష ప్రదర్శిస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీసం విపత్తు సమయంలోనైనా ఆదుకునేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, అజ్మీర రామ్మూర్తి, సిహెచ్ సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, తాటి నిర్మల, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపిటిసిలు ఏలూరి భాస్కర్రావు, బానోత్ రామ్మూర్తి, మాజీ సర్పంచ్ అజ్మీర ఆశ, పగిళ్ల వీరభద్రం, యడ్లపల్లి శంకరయ్య, కూచిపూడి రవి, పలువురు సిపిఐ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# యస్ఆర్ -బిజీయన్ఆర్ ఔన్నత్యం పెంపుదలకే అపూర్వ సమ్మేళనం!






-మొదటిపేజీ తరువాయి

నివాళులు అర్పిస్తూ యస్.మణిభూషనా చారి తీర్మానం ప్రవేశపెట్టగా సభ రెండు నిముషాలు మౌనం పాటించింది. అనంతరం ఈ కార్యక్రమంకు అద్యక్షత వహించిన కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అద్యక్షులు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందించడానికి పూర్వ విద్యార్థి సంఘం గత ఏడాదిగా కృషి చేసిందన్నారు. మానవీయవిలువలు పెంపొందించడమే ధ్యేయంగా తమ సంఘం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఆటంకాలు ఎదురైనా సమావేశంకు హాజరైన పూర్వ విద్యార్థులను ఆయన ప్రశంశించారు. సమావేశంలో అతిథిగా పాల్గొన్న డిల్లీ ఇగ్నో ప్రొపెసర్ యం యస్ సీనం రాజు మాట్లాడుతూ యస్ఆర్ %డ%బిజీయన్ఆర్ కళాశాల గొప్ప చరిత్ర, సంస్కృతిని సృష్టించిందని అన్నారు. కళాశాల అబివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడాలని కోరారు. సంఘం ప్రదాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ 13 రకాలపిజీ కోర్సులు కళాశాలలలో ఉన్నా, అద్యాపకులున్నా ఒక్క తరగతిగది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకోర్టు, ఐటి హబ్ తరలించేపక్షంలో ఆభవనాలు కళాశాలకు కెటాయించాలని కోరారు. కళాశాలపూర్వ విద్యార్థి సంఘం కళాశాల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలపరిష్కారం దిశగా ఆలోచిస్తుందన్నారు. హైకోర్టు న్యాయవాది కడారు ప్రభాకరరావు మాట్లాడుతూ కళాశాల ప్రగతిశీల వారసత్వంను అందించిందని కొనియాడారు. భరత్ విద్యాసంస్థలు అధిపతి శీలం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కళాశాల అందించిన మానవీయ విలువలు కొనియాడారు. అనంతరం సభలో"అఖండ జ్ఞానజ్యోతి గెంటేల నారాయణరావు", "చదువులుమ్మ ఒడిలో జ్ఞాపకాలం!" పుస్తకాలను వేదికపై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంను నాళ్ళ బానూచందర్, గోపి శెట్టి వెంకటేశ్వరరావులు నిర్వహించారు. రెండు పుస్తకాలు కళాశాల ఔన్నత్యాన్ని పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థి నాయకుడు, ప్రముఖ యాంకర్ పూజారి గణాశంకర్ రూపొందించిన డాక్యుమెంటరీని అతిథులు ప్రారంబించారు. కట్టెకోల చిన నరసయ్య కళాశాలలోని జ్ఞాపకాలను వివరిస్తూ కళాశాల ఇచ్చిన స్ఫూర్తితో సామాజిక స్పృహ కలిగిన మంచి జీవితాన్ని గడిపేందుకు దోహదపడిందని అన్నారు. కళాశాల జ్ఞాపకాలపై కలలు పంచిన జీవితం శీర్షికన తను రచించిన కవితను ఆలపించారు. అపూర్వ సమ్మేళనంకు పెద్దసంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు తమ మిత్రులతో జ్ఞాపకాలు పంచుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు అయిన మల్లం రమేష్ మాట్లాడే బొమ్మ విన్యాసాలు ప్రదర్శించారు. యం.పుల్లయ్య, కాల్వ కట్ట జాన్, గోవింద్, రచయిత దీకొండ చంద్రకళ, రిటైర్ న్యాయమూర్తి మాదార్, బిచ్చల తిరుమల రావు , తదితర పూర్వ విద్యార్థులు ప్రసంగించారు.